
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 44 | గురువారం 12 మార్చి 2026 | పేజీలు : 4 | వెల : 3/-




# యూనివర్సిటీ టవున్‌షిప్స్ తీసుకొస్తాం



యూనివర్సిటీలన్నిటికి కలిపి ఒకే యాక్ట్ రూపొందించే ప్రయత్నం

ఉన్నత, పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులు

విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్

**అమరావతి**

రాష్ట్రంలో ప్రపంచ అత్యుత్తమ ప్రమాణాలతో యూనివర్సిటీ టవున్‌షిప్‌లను తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోనశశిధర్ తెలిపారు. కలెక్టర్ల సదస్సులో బాగంగా విద్యాశాఖ ప్రగతి గురించి ఆయన వివరించారు. గత 18 నెలల కాలంలో విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. 11వేల అంగన్వాడీలను పాఠశాలతో అనుసంధానం చేశామన్నారు. మరో 30వేల పాఠశాలలను కూడా అనుసంధాంన చేయనున్నామని, మండలానికి ఒక పాఠశాలను తీసుకుని ఆ ప్రాంతంలోని అంగన్వాడీని ఎలా అనుసంధానం చేయాలనే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని, కలెక్టరలు కూడా ఈ దిశగా సలహాలు ఇవ్వాలని కోరారు. 779 అప్పర్ - మిగతా3లో



## పార్లమెంట్‌లో చర్చ జరగాలి

- ప్రజలకు భయపడొద్దని చెబుతున్న మోదీనే భయపడుతున్నారు
- పార్లమెంట్ ప్రాంగణంలో ఎల్‌పీజీ కొరతపై నిరసన
- ప్రధాని మోదీపై కీలక వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ
- ఎప్‌స్టీన్ ఫైల్స్, అదానీ కేసు కారణంగా ఆయన సభలోకి కూడా రాలేకపోతున్నారు.
- పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, వాటి ప్రభావం భారత్‌పై ఎలా పడుతుందన్న అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి

# టూరిజంపై దృష్టి పెట్టాలి

సంపద సృష్టి అవకాశాలను ఉపయోగించుకోవాలి

కంభం చెరువు ఆసియాలోనే అతిపెద్ద మానవ నిర్మిత నీటి వనరు

పాపికొండలు, గండికోట భారత్‌కే గ్రాండ్ కాన్యన్, సూర్యలంక మరో గోవాగా తయారవుతుందన్న సీఎం

పర్యాటక రంగంలో పెట్టుబడులపై కీలక సమీక్ష




**అమరావతి**

వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటిని సక్రమంగా ఉపయోగించుకుంటేనే మంచి ప్రయోజనాలు పొందగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాబోయే తరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సహజ వనరులను అందించాల్సిన బాధ్యత మనందరిపైనే ఉందని సీఎం పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో 2వ రోజు కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. ఈ క్రమంలో సీఎం పెట్టుబడులు, వైద్యం, సూపర్ సిక్స్ - సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య-నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలను సీఎం - మిగతా3లో




## మన నిపుణులకు విదేశాల్లో ఫుల్ డిమాండ్

- భారత్‌కు మూడో ర్యాంకు!
- ప్రపంచవ్యాప్త విదేశీ నియామకాల్లో భారత్‌కు మూడో స్థానం
- ప్రపంచంలోని ఏఐ ట్రెండ్లలో 7.2 శాతం భారతీయులే
- అమెరికా తర్వాత అతిపెద్ద టాలెంట్ బేస్‌గా నిలిచిన ఇండియా
- భారత నిపుణుల కోసం యూఎస్, యూకే, ఆస్ట్రేలియా పోటీ
- భారత్‌లో ఏఐ ట్రెండ్ల సగటు వేతనం గంటకు 12 డాలర్లు

# ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ లేఖ

- పన్ను ఎగవేతదారులు తప్పించుకోవడానికి వీల్లేదు: సీఎం చంద్రబాబు
- పన్ను ఎగవేతలను అరికట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ఇతర రాష్ట్రాల్లో ఉంటూ ఏపీలో పనిచేసే కాంట్రాక్టర్లపై ప్రత్యేక దృష్టి
- పన్ను ఎగవేతదారులను గుర్తించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం
- ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం నుంచి అందే లబ్ధిని వివరిస్తూ సంక్షేమ లేఖ ఇవ్వాలని ఆదేశం
- పథకాల అమలులో పూర్తి పారదర్శకత తీసుకురావడమే లక్ష్యమని వెల్లడి



**అమరావతి**

రాష్ట్రంలో పన్ను ఎగవేతలను నిరోధించేందుకు పటిష్ఠమైన కార్యాచరణ చేపట్టాలని, ఇందుకోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అమరావతిలో కొనసాగుతున్న ఆరో జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భాగంగా ఆయన ఆదాయార్జన శాఖలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పన్ను ఎగవేతలపై కఠినంగా వ్యవహరించాలని, అయితే పన్ను చెల్లింపుదారులను అనవసరంగా వేధించవద్దని స్పష్టం చేశారు. కొందరు కాంట్రాక్టర్లు తమ కార్యాలయాలను పొరుగు రాష్ట్రాల్లో ఏర్పాటు చేసుకొని, ఆంధ్రప్రదేశ్‌లో పనులు చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. జాతీయ రహదారులు, రైల్వేలు, ఇతర ప్రాజెక్టుల పనులు చేస్తున్నప్పటికీ, వారి నుంచి రాష్ట్రానికి రావాల్సిన పన్నులు రావడం లేదని - మిగతా3లో



# శభాష్ దుర్గేష్

## మంత్రి కందుల దుర్గేష్‌ను ప్రశంసించిన సీఎం చంద్రబాబు

**అమరావతి**

ముంబయి పర్యటనలో క్రియాశీలకంగా వ్యవహరించి ప్రతిష్టాత్మక సంస్థతో ఎంఓయూ కుదుర్చుకున్నందుకు మంత్రి దుర్గేష్ కు సీఎం చంద్రబాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వెలగపూడి సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భాగంగా పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పనితీరును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ముంబయి పర్యటనలో రాష్ట్ర పర్యాటక రంగ ప్రగతి కోసం మంత్రి కందుల దుర్గేష్ చూపిన చొరవను కొనియాడుతూ, 'శభాష్ దుర్గేష్.. వెల్ డన్, కీప్ ఇట్ అప్' అంటూ ప్రశంసలు కురిపించారు. వివరాల్లోకి వెళ్తే ముంబైలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరిగిన 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ - మిగతా3లో



## లోక్‌సభ రూల్స్ ప్రకారమే నడుస్తుంది

- నేనెప్పుడూ ఆ నియమాలు ఉల్లంఘించలేదు: స్పీకర్ ఓం బిర్లా
- 140 కోట్లమంది దేశ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమే లోక్‌సభ
- స్పీకర్ సభా గౌరవానికి ప్రతీక అని ఓం బిర్లా వ్యాఖ్య

## చమురు ధరల ప్రకంపనలు

- భారీగా పతనమైన సెన్సెక్స్, నిఫ్టీ
- అంతర్జాతీయ చమురు ధరల ఒడిదొడుకులతో మార్కెట్లకు భారీగా నష్టాలు
- సెన్సెక్స్ 829 పాయింట్లు, నిఫ్టీ 227 పాయింట్లు నష్టం
- తీవ్రంగా నష్టపోయిన ఆటో, ఎఫ్ఎంసీజీ, రియాల్టీ రంగాల షేర్లు
- ఇంధన భద్రతపై ఇరాన్‌తో చర్చలు జరిపిన భారత విదేశాంగ మంత్రి



## విజయ్ వైపు.. ఆ ముగ్గురి చూపు

- టీవీకే అధినేత విజయ్ ఇచ్చిన పిలుపునకు స్పందించిన ముగ్గురు నేతలు
- ఈ ముగ్గురి విజయ్‌తో కలిసి మెగా కూటమి దిశగా కసరత్తులలో ఉన్నట్టు సమాచారాలు
- విజయ్‌కు మరింత బలాన్ని ఇచ్చేందుకు పీఎంకే వ్యవస్థాపకుడు రాందాస్ ఓ వైపు ,దివంగత సీఎం జె. జయలలిత నెచ్చెలి శశికళ మరోవైపు సన్నద్ధమవుతున్నట్టు సంకేతాలు
- అన్బుమణి పీఎంకే అన్నాడీఎంకే కూటమిలో చేరిన దృష్ట్యా, డీఎంకేలో తమకు అవకాశం లేక పోవడంతో ఇక విజయ్ పక్షాన నిలబడేందుకు సమత్తం



# శభాష్ దుర్గేష్

-మొదటిపేజీ తరువాయి

అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పోలో పాల్గొన్న విశేషాలను మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వివరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి కల్పించిన పారిశ్రామిక హోదా, నూతన పర్యాటక పాలసీ 2024--29, ఇన్వెస్టర్లకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులకు సమగ్రంగా వివరించానని తెలిపారు. ఈ క్రమంలో ప్రముఖ సంస్థ 'మెసెర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్' ప్రతినిధులు ఏపీ పర్యాటక రంగ పురోగతి పట్ల ఆకర్షితులై విశాఖపట్నంలో రూ. 100 కోట్లతో అమ్యూజ్‌మెంట్ పార్క్ ఏర్పాటు చేసేందుకు అప్పటికప్పుడు అక్కడే ఎంఓయూ కుదుర్చుకున్నారని మంత్రి దుర్గేష్ తెలిపారు.సినిమా రంగం మరియు స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగంపై 'యూరోస్' సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపానన్నారు. ఈ సంస్థ ప్రతినిధులు త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇప్పటికే ఒక పర్యాయం వీరితో సీఎం చంద్రబాబు నాయుడు చర్చించినట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. భవిష్యత్తు అంతా 'క్రియేటివ్ ఎకానమీ'దేనని స్పష్టం చేశారు. ఈ దిశగా అమరావతిలో ఒక భారీ 'క్రియేటివ్ సిటీ'ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇది ఏఐ ఫిల్మ్ ఇండస్ట్రీ, యూట్యూబ్, ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ కంటెంట్ సృష్టికి వేదికగా ఉంటుందన్నారు.అమరావతిని గ్లోబల్ క్రియేటివ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురోగతి కోసం నిరంతరం కృషి చేయాలని, పర్యాటక మరియు సాంస్కృతిక రంగాల్లో ఏపీని అగ్రస్థానంలో నిలపాలని మంత్రి దుర్గేష్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు.



# యువనేతలకు పోటీ చేసేదెక్కడ

**నెల్లూరు :** వైసీపీ 20 నెలలుగా అధికారం కోల్పోయామనే బాధ వెంటాడుతూనే ఉంది. మళ్లీ పవర్‌లోకి వస్తామా? ఫీల్డ్‌లోకి దిగి పనిచేస్తే పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయో? లేదో? అనే డైలమా కంటిన్యూ అవుతోంది. ఓవైపు వైసీపీ లీడర్లు..క్యాడర్..డైలమాలో ఉంటే..కొన్ని చోట్ల టికెట్ ఫైట్ నడుస్తుంది. మరికొన్ని చోట్ల నడిపించే నాయకుడు లేక క్యాడర్ అయోమయంలో పడిపోయిందట. ఇక కొందరు ముఖ్యనేతల పరిస్థితి ఇంకా గమ్మత్తుగా ఉందట. పేరు గొప్పగా ఉన్నా చెప్పుకోవడానికి తమకంటూ ఓ నియోజకవర్గం లేకుండా పోయిందని మధన పడుతున్నారట. వైసీపీకి చెందిన పలువురు యువనేతలు అయితే అధినేత నిర్ణయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారట. గత ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేయాలని ఆదేశిస్తే అక్కడ పోటీ చేశాం. అప్పుడు అధికారం ఉంది గెలుస్తామనే ధీమా ఉండేది. ఇప్పుడు అపోజిషన్‌లో ఉన్నాం. అసలే పరిస్థితులు బాలేవు. పైగా ప్రతిపక్షంలోకి వచ్చి 20 నెలలు గడిచిపోయింది. ఎన్నికలకు ఇంకా మూడేళ్ల టైమ్ ఉన్నా జమిలి ఎలక్షన్స్ వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే త్వరగా ఏదో ఒక నియోజకవర్గానికి ఇంచార్జ్‌గా నియమిస్తే వెళ్లి అక్కడ పనిచేసుకుంటామంటూ అర్జీలు పెట్టుకుంటున్నారు పలువురు ఫ్యాన్ పార్టీ లీడర్లు. అప్పటిలోగా రాజకీయంగా అడుగు తీసి అడుగు వేయాలంటే ఆలోచించే పరిస్థితిని ఫేస్ చేస్తున్నారట. తమకంటూ ఓ నియోజకవర్గం లేకుండా పోయిందన్న భావనలో ఉన్నారట విజయవాడ తూర్పు నియోజకవర్గంలో దేవినేని అవినాష్ యువ నాయకుడిగా దూకుడు ప్రదర్శిస్తున్నారు. కూటమిపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ..బలమైన కౌంటర్ ఇస్తూ నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నారు. పైగా కమ్మ సామాజికవర్గంలో అంతో ఇంతో మద్దతున్న నేత. కానీ వచ్చే ఎన్నికల్లో ఆయన ఎక్కడి నుంచే పోటీ చేస్తారు? అంటే..ఇప్పటికైతే నో క్లారిటీ. దీంతో ఆయన ఎటువైపు అడుగు వేయాలన్నది తేల్చుకోలేక పోతున్నారట. విజయవాడ ఎంపీగా పోటీ చేయాలని కొంతసేపు..కాదు పెనమలూరు నియోజకవర్గం ఇస్తామని మరోసారి..మచిలీపట్నం నుంచి పోటీ చేయించే యోచన అంటూ ఇంకోసారి లీకులు ఇస్తుండటంతో దేవినేని అవినాష్ సందిగ్ధంలో పడ్డారట.ఇక విజయవాడ పశ్చిమలో పోతిన వెంకట మహేష్, వెల్లంపల్లి శ్రీనివాస్ ఇద్దరిలో ఎవరికి టికెట్ ఇస్తారో తెలియని పరిస్థితి. అటు నెల్లూరు సిటీ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయితే సైలెంట్ మోడ్‌లో ఉన్నారు. గత ఎన్నికల్లో ఆయనను నరసరావుపేట ఎంపీగా పోటీ చేయించారు. కానీ ఆయన అక్కడ ఓడిపోయారు. దీంతో మళ్లీ తిరిగి తన సొంత నియోజకవర్గానికి వెళ్లాలనుకుంటున్నారు. కానీ అక్కడ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన అడాల ప్రభాకర్‌రెడ్డి మళ్లీ టికెట్ ఆశించే అవకాశం ఉందంటున్నారు. దీంతో తిరిగి సొంత సెగ్మెంట్ నుంచి పోటీ చేయడంపై అనిల్‌కుమార్ యాదవ్‌కు అధిష్టానం నుంచి అభయం దక్కలేదంటున్నారు. అటు గుడివాడ అమర్‌నాథ్ తనను గాజువాక ఇంచార్జ్‌గా నియమించడంపై అసంతృప్తిగా ఉన్నారట.ఇలా గత ఎన్నికల్లో నియోజకవర్గాలు మార్చి అధిష్టానం మరో చోటు నుంచి పోటీ చేయించిన నేతలంతా పొలిటికల్ ఫ్యూచర్‌పై డైలమాలో ఉన్నారట. వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేయాలనే దానిపై క్లారిటీ లేకపోవడంతో లైమ్‌లైట్‌లో ఉండేందుకు ఇష్టపడట్లేదట. ఏదో ఒక నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఇప్పటినుంచే పని చేసుకుం టూపోతేనే పట్టు సాధించే అవకాశం ఉంటుందని..లేకపోతే గత ఎన్నికల లాగా లాస్ట్ మూమెంట్‌లో నియోజకవర్గాలు మారిస్తే కష్టమే అంటున్నారు ఫ్యాన్ పార్టీ లీడర్లు. రాష్ట్రవ్యాప్తంగా చాలామంది నేతలు జగన్ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారట. నియోజకవర్గ ఇంచార్జ్‌లు, కీలక నేతలు పోటీ చేసే స్థానాలపై వైసీపీ అధినేత ఎప్పుడు డెసిషన్ తీసుకుంటారోనన్నది సస్పెన్స్‌గా మారింది



# ఈ సారి వారసులకు షాక్ తప్పదా

**తిరుపతి :** 2024లో ఘోర పరాజయం. ఆల్‌మోస్ట్ వైసీపీ శూన్యం నుంచి తిరిగి బౌన్స్ బ్యాక్ కావాల్సి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రయోగాలు చేసే పరిస్థితి లేదంటున్నారట వైసీపీ అధినేత జగన్. నియోజకవర్గాలపై పట్టున్న నేతలు.. రాజకీయంగా అనుభవం ఉన్న లీడర్లు, కుల బలం ఉన్న నేతలకే మళ్లీ టికెట్ ఇచ్చే యోచనలో ఉన్నారట. కానీ చాలామంది నేతలు..వయోభారమనో..తాము యాక్టీవ్‌గా ఉన్నప్పుడే వారసులను రాజకీయాల్లోకి తేవాలని ఆశపడుతున్నారట. అందుకే తమ కొడుకు, కూతురుకు టికెట్ కావాలని ఇప్పటినుంచే అర్జీలు పెట్టుకున్నారట. ఇలా వైసీపీలో చాలామంది లీడర్ల వారసులు రాబోయే ఎన్నికల్లో పోటీకి సిద్ధపడుతున్నారట.2024లోనే టికెట్ ఆశించిగా కొందరికి తప్ప..మిగతా చోట్ల తండ్రులనే రంగంలోకి దించారు. కొన్ని చోట్ల అధినాయకత్వాన్ని మెప్పించి ఒప్పించి కొందరు లీడర్లు తమ వారసులకు టికెట్లు ఇప్పించుకున్నా పరాభావం తప్పలేదు. దాంతో వైసీపీ హైకమాండ్ ఆలోచనలు మారాయని అంటున్నారు. ఈసారి ఎన్నికలు 2024 కంటే ఎంతో ప్రతిష్టాత్మకమైనవి అని వైసీపీ పెద్దలు భావిస్తున్నారట. దాంతో వారసులకు నో చాన్స్ అన్న చర్చ అయితే ఫ్యాన్ పార్టీలో జోరుగా సాగుతోందని చెబుతున్నారు.గత ఎన్నికల్లో తిరుపతి నుంచి భూమన కరుణాకర్‌రెడ్డి తనయుడు భూమన అభినయ్ రెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. అలాగే చంద్రగిరి నుంచి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, మచిలీపట్నం నుంచి పేర్ని కిట్టూ పోటీ చేసినా గెలవలేకపోయారు. దాంతో ఈసారి వీరి ప్లేస్ లో తండ్రులనే పోటీకి రెడీ కావాలని వైసీపీ హైకమాండ్ సూచించిందని అంటున్నారు. ఈ క్రమంలోనే తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తిరిగి యాక్టివ్ అయ్యారని చర్చించుకుంటున్నారు. భూమన పార్టీ నేతలతో కూడా ఎక్కువగా సమావేశాలు జరుపుతున్నారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని కూడా సంకేతాలు ఇస్తున్నారట.తన కుమారుడికి రాజకీయంగా ఎంతో భవిష్యత్తు ఉందని వైసీపీకి రాబోయే ఎన్నికలు కీలకం కావడంతో తానే పోటీకి సిద్ధమవుతున్నానని చెబుతున్నారట. ఇక మాజీ మంత్రి పేర్ని నాని అయితే మచిలీపట్నంలో తన కుమారుడినే పోటీకి పెట్టాలని చూస్తున్నారట. చెవిరెడ్డి భాస్కరరెడ్డి అదే ఆలోచనలో ఉన్నారని..మరోసారి మోహిత్‌రెడ్డినే బరిలోకి దించబోతున్నారట. వీళ్లు ఆల్రెడీ పోటీ చేసి ఓడిన నేతలు. వాళ్లకు టికెట్ ఇచ్చేందుకు వైసీపీ అధిష్టానం సుముఖంగా లేదంటున్నారు. అలాంటిది మరికొందరు నేతలు రాబోయే ఎన్నికల్లో తమ కూతురు, లేదా కొడుకును బరిలోకి దింపాలనుకుంటున్నారు. అయితే కీలక స్థానాలలో తండ్రులే పోటీ పడితే మంచి రిజల్ట్స్ వస్తాయన్నది వైసీపీ హైకమాండ్ ఆలోచనగా చెబుతున్నారు. ఉత్తరాంధ్రలో బొత్స సత్యనారాయణ తన కుమారుడు బొత్స సందీప్‌ను చీపురుపల్లి నుంచి దించాలని అనుకుంటున్నారట. అలాగే మాజీ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి తన కుమార్తెకి టికెట్ కోరబోతున్నారట. శ్రీకాకుళంలో ధర్మాన సోదరులు తమ కుమారులనే పోటీకి దించే యోచనలో ఉన్నారని తెలుస్తోంది.అయితే జగన్ వీరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తారా లేదా అన్నది సస్పెన్స్‌గా మారింది. వారసులకు టికెట్ ఇవ్వడం పక్కన పెట్టి..సీనియర్ లీడర్లను ఎంపీలుగా బరిలోకి దించాలనేది జగన్ ఆలోచనగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే పోటీ చేసి ఓడిన వారసులకు మళ్లీ టికెట్ దక్కేనా? కొత్తగా వారసులకు సీటు ఇచ్చేందుకు జగన్ ఓకే చెప్తారా? అనేది ఇప్పటికైతే తేలని అంశంగా ఉంది. అయితే అధికారంలో ఉన్న టీడీపీ నెమ్మదిగా సీనియర్లను సైడ్ చేస్తూ యంగ్ లీడర్లకు అవకాశాలు ఇస్తుంటే.. వైసీపీ మాత్రం సీనియర్లను వదలకూడదని పట్టుదలగా ఉండటం ఆసక్తికరంగా మారింది.



## ప్రతి లబ్ధిదారుడికి 'సంక్షేమ లేఖ'

-మొదటిపేజీ తరువాయి

అసంతృప్తి వ్యక్తం చేశారు. టెండర్లు, వర్క్ ఆర్డర్లలో ఉన్న కాంట్రాక్టర్ల నుంచి ఆదాయం రాబట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టుల కాంట్రాక్టర్లు చెల్లించే పన్నులు మన రాష్ట్ర ఖజానాకే చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గట్టిగా చెప్పారు. "పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధి నమోదైతేనే ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం వస్తుంది. ప్రతి రంగంలోనూ వృద్ధి సాధించడం ద్వారా నిర్దేశిత జీఎస్‌డీపీ లక్ష్యాన్ని చేరుకోవాలి" అని చంద్రబాబు అన్నారు. పన్ను ఎగవేతలకు పాల్పడి ఎవరూ తప్పించుకోవడానికి వీల్లేదని, చట్ట ప్రకారం ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించేలా చూడాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పన్ను వసూళ్ల విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తూనే, నిజాయితీపరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. సూపర్ సిక్స్ సహా ఇతర సంక్షేమ పథకాల అమలులో పూర్తిస్థాయి పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రయోజనాలను వివరిస్తూ 'సంక్షేమ లేఖ' అందజేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "ప్రతి నెలా ఏ కుటుంబానికి పెన్షన్, ఉచిత సిలెండర్, తల్లికి వందనం వంటి పథకాల ద్వారా ఎంత లబ్ధి చేకూరుతుందో స్పష్టంగా తెలియజేస్తూ లేఖ ఇవ్వాలి. దీనివల్ల ప్రభుత్వ పనితీరులో పారదర్శకతతో పాటు, లబ్ధిదారుల్లో పథకాలపై యాజమాన్య భావన పెరుగుతుంది" అని అన్నారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి త్వరలోనే ఒక క్యాలెండర్‌ను కూడా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. "పెట్టుబడుల గురించి ఎలా ఆలోచిస్తున్నామో, అదే స్థాయిలో పేదల సంక్షేమం, వారి సాధికారత గురించి కూడా కలెక్టర్లు ఆలోచించాలి. సంపద సృష్టితో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ధ్యేయం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద మార్చి 9 నాటికి 50.45 కోట్ల ప్రయాణాలు నమోదయ్యాయని, ఇందుకోసం ఆర్టీసీకి ప్రభుత్వం రూ.1,775 కోట్లు రీయింబర్స్ చేసిందని తెలిపారు. సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలని కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఉగాది నాటికి 2.5 లక్షల సామూహిక గృహప్రవేశాలు నిర్వహించాలని, ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన అధికారులకు సూచించారు.

## టూరిజంపై దృష్టి పెట్టాలి

-మొదటిపేజీ తరువాయి

అధికారులకు వివరించారు. అమరావతిలో క్రియేటివ్ సిటీని ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఏపీలో ఆతిథ్య రంగానికి మంచి అవకాశాలు ఉన్నందున ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. దానికోసం 50 వేల హోటల్ గదులు సిద్ధం కావాలన్నారు. ఏమీ లేని ప్రాంతాల్లోనే కొన్ని దేశాల్లో టూరిజం అభివృద్ధి చేస్తున్నారన్న సీఎం, ఏపీలో అనేక చరిత్రాత్మక ప్రాంతాలు ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నందున, వాటిని అభివృద్ధి చేసే అంశంపై దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు.

**పర్యాటక రంగంలో పెట్టుబడులపై కీలక సమీక్ష**

యుద్ధ ప్రభావాల దృష్ట్యా, విదేశాల కంటే స్థానికంగా ఉండే పర్యాటకానికి పెద్దఎత్తున ఆకర్షణ పెరుగుతుందని సీఎం తెలిపారు. పాపికొండలు, గండికోట, భారత్? గ్రాండ్ కెన్యాన్, సూర్యలంక మరో గోవాగా తయారవుతుందన్నారు. తిమ్మమ్మ మర్రిమాను వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తే మంచి పర్యాటక ప్రాంతంగా మారుతుందని సూచించారు. కంభం చెరువు ఆసియాలోనే అతిపెద్ద మానవ నిర్మిత నీటి వనరని అన్నారు. ఏఐ, ఫిలిం, కంటెంట్ క్రియేషన్ పరిశ్రమలకు పెద్ద పీట వేస్తామని తెలిపారు. రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ పెరిగేందుకు వీలుగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 'రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. సంపద సృష్టించేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎలా ఉన్నామో జిల్లాల వారీగా వివరాలు ఉండాలి. గత వైఎస్సార్సీపీ హయాంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రాలేదు. ఉన్న కంపెనీలు కూడా పారిపోయిన పరిస్థితి అందరం చూశాం. వనరులు ఉన్నా సరైన రీతిలో ఉపయోగించుకోవాలి. లేదంటే వ్యర్థమే.' స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో జిల్లా కలెక్టర్లు పోటీ పడాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో జిల్లాల వారీగా ర్యాంకులిస్తామని తెలిపారు. పెట్టుబడులు రాబట్టడం వాటిని గ్రౌండ్ అయ్యేలా చూడడంలో కలెక్టర్లు ప్రోయాక్టీవ్‌గా ఉండాలన్నారు. పెట్టుబడుల ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు.

**ప్రణాళికలు సిద్ధం చెయ్యాలి**

జిల్లాల్లో ఉన్న అవకాశాలు అనుకూలతల ఆధారంగా పెట్టుబడులు సహా వివిధ రంగాలను ప్రోత్సహించేలా కలెక్టర్లు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. విశాఖ రీజియన్‌కు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, అమరావతికి పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్, తిరుపతి రీజియన్‌కు ముఖేష్ కుమార్ మీనా బాధ్యత వహిస్తారని తెలిపారు. అనుమతులు వేగంగా ఇవ్వటంతోపాటు భూ కేటాయింపులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరిగేలా చూడాలని ఆదేశించారు. పరిశ్రమలకు నీటిని ఇస్తేనే వేగంగా ఉత్పాదన ప్రారంభిస్తారని తెలిపారు. కడప జిల్లాలో కొప్పర్తి కూడా ఓర్వకల్లు పారిశ్రామిక క్లస్టర్‌లా తయారు కావాలని ఆదేశించారు. 2019-24లో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి ఎవ్వరూ ముందుకు రాలేదన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, 2014-19లో పరిశ్రమలకు ఇచ్చిన భూములను గత ప్రభుత్వం వేరే అవసరాలకు వాడేసిందని విమర్శించారు.

## యూనివర్సిటీ టవున్‌షిప్స్ తీసుకొస్తాం



-మొదటిపేజీ తరువాయి

ప్రైమరీ స్కూళ్లను అప్ గ్రేడ్ చేశామన్నారు. కమ్యూనిటీ బేస్డ్ స్టూడెంట్ ట్రాకింగ్ సిస్టమ్‌లో బడి ఈడు పిల్లలంతా పాఠశాలల్లో ఉండేలా చేస్తున్నామన్నారు. ఇప్పటికే 50వేల మంది విద్యార్థులను మళ్లీ బడిబాట పట్టించామన్నారు. లీప్ యాప్ ద్వారా ఆయా పాఠశాల ప్రాంతంలో ఎంతమంది బడి ఈడు పిల్లలున్నారు, వారి వివరాలన్నీ కూడా నిక్షిప్తం చేశామన్నారు. ఆయ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి వెంటనే దీనికి సంబంధించి అలర్ట్ వెళుతుందని, ఉపాధ్యాయులు ఆ విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడి అతడ్ని బడిలో చేర్పించే వీలు కలుగుతుందన్నారు. 598 మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో 40 మందికంటే తక్కువ విద్యార్థులున్నారని ఈ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాల్సిన అవసరముందన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు చాలా ముఖ్యమన్నారు. రాష్ట్రంలో 125 ఆటిజం కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పాఠశాలలను అభివద్ధి చేయడానికి దాతల సహకారం కూడా తీసుకుంటామని, ఇందుకోసం త్వరలోనే ఒక డోనర్ యాప్‌ను అభివద్ధి చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఉన్నత విద్యను గాడిలో పెట్టడానికి సీఎం, మంత్రి నారా లోకేష్ ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ప్రపంచ అత్యుత్తమ ప్రమాణాలతో యూనివర్సిటీ టవున్‌షిప్‌లను ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు యూనివర్సిటీ చట్టాలు ఏ యూనివర్సిటీకీ ఆయా యూనివర్సిటీ ఒక ప్రత్యేక చట్టం ఉందని అలా కాకుండా రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు ఒక ఏకీకత చట్టం తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని, దీనికి సంబంధించి సలహాలు తీసుకొని తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. కళాశాల్లో అధ్యాపకులు, విద్యార్థులకు ముఖ ఆధారిత హాజరు అమలు చేస్తామన్నారు.

# జొన్నాడ తారక రామ నగర్‌లో పోలీసుల
# కార్డన్ సెర్చ్‌రికార్డులు లేని 22 వాహనాలు సీజ్

– అక్రమ సారా, గంజాయి విక్రయాలపై ప్రత్యేక నిఘా

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 12:** రాష్ట్ర డీజీపీ, ఐజీ, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, డీఎస్పీ సుంకర్ మురళి ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటనియోజకవర్గంలో పోలీసు అధికారులు విస్తృతంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. రూరల్ సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఆలమూరు ఎస్ఐ జి. నరేష్, రావులపాలెం,కొత్తపేట ఎస్ఐలు సురేంద్ర, చంటి బాబు, రావులపాలెం సర్కిల్, కొత్తపేట సర్కిల్ పోలీసు సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.ఈ సందర్బంగా అధికారులు మాట్లాడుతూ కార్డన్ సెర్చ్ అనేది ఒక ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలు, నేరాలకు పాల్పడే వారిని గుర్తించేందుకు పోలీసులు చేపట్టే ప్రత్యేక తనిఖీ కార్యక్రమం. ఈ ప్రక్రియలో ఆ ప్రాంతంలోని ఇళ్లు, వాహనాలు, వ్యక్తుల వివరాలను పరిశీలిస్తూ చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటారు అని తెలియచేసారు.ఈ నేపథ్యంలో జొన్నాడ తారక రామ నగర్ ప్రాంతంలో తెల్లవారు 4 :30 నిమిషాలకు మొదలైన కార్యక్రమం లో పోలీసులు ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. అక్రమ సారా తయారీ, గంజాయి విక్రయం, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని సుమారు 22 వాహనాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.సీజ్ చేసిన వాహనాలకు సరైన ఆధారాలు చూపిస్తే తిరిగి ఇస్తామని తెలిపారు.ఆయా ప్రాంతంలో చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని పోలీసులు కోరారు.



# మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా
# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ16వ ఆవిర్భావ వేడుకలు

– మరోసారి విజయదుందుభి మోగిస్తాం.. జగన్ పాలనే మళ్ళీ వస్తుంది

– అనపర్తిలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ వేడుకల్లో డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 12:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 15 ఏళ్లు పూర్తి చేసుకుని 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భాన్ని పురస్కరించుకుని అనపర్తిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని జగ్గంపేట వేదికగానే ప్రారంభమైన విషయాన్ని గుర్తుచేశారు. ఆవిర్భావం నుంచి పార్టీ సృష్టించిన చరిత్రను వివరిస్తూ, 2019–24 మధ్య కాలంలో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి కులమతాలకు, వర్గాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందించారని కొనియాడారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేదల సంక్షేమమే ధ్యేయంగా సాగిన జగన్ పాలన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని, రానున్న రోజుల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరిగి విజయదుందుభి మోగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల పార్టీ కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి వైయస్ఆర్‌సీపీ టౌన్ అధ్యక్షులు నల్లమిల్లి మురళి మోహన బాలకృష్ణారెడ్డి (మురళి), గ్రామ సర్పంచ్ వారా కుమారి, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు నందిక ప్రమీల, సత్తి వెంకట రెడ్డి, సత్తి గంగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కొండేటి భీమేష్, ఏడుకొండలు, వార్డు సభ్యులు వాసంశెట్టి కోటేశ్వరరావు, మల్లిడి కృష్ణారెడ్డి, యాసిడ్ రాము, సుమన్, పార్టీ నాయకులు తిరగట్టి శివ, మండా శ్రీను, అబ్రహం, చింతా శ్రీనివాస్ రెడ్డి, గుంటూరు శ్రీను, కరెంటు రవి, బుల్లయ్య, కానూరి కృష్ణ, ర్యాలీ కృష్ణ, మల్లీశ్వరరావు, సూర్యనారాయణ, చిన్న పులి, సత్తి శ్రీనివాస్ రెడ్డి, షేక్ అబ్రహం, షేక్ జాఫర్, బీరువాల ధర్మారెడ్డి, వెంకట రెడ్డి, బాబురావు, సంగీత్, చిట్టూరి పుండరీవాసు, సత్యనారాయణ రెడ్డి, మరియు వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిటిడి పంచగవ్య ఉత్పత్తులను మరింత పెంచుతాం :

– ఉత్పత్తుల పంపిణీపై ప్రత్యేక దృష్టి

– టీటీడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్



**అంకుశం న్యూస్ తిరుపతి మార్చి 12:** టిటిడి పంచగవ్య ఉత్పత్తులను మరింతగా పెంచి, భక్తులకు సకాలంలో అందించేలా చర్యలు తీసుకుంటున్నామని టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్ తెలిపారు. అలిపిరి సమీపంలోని నమామి గోవింద పంచగవ్య ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని ఆయన గురువారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, టిటిడి ఆధ్వర్యంలో దేశీయ ఆవుల మూత్రం, పేడ, పాలు, నెయ్యి, పెరుగుతో సుమారు 15 రకాల పంచగవ్య ఉత్పత్తులను తయారు చేస్తున్నామని చెప్పారు. సహజమైన విధానంలో, భక్తులకు ఉపయోగకరంగా ఉండేలా మరింత నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. పంచగవ్య ఉత్పత్తుల తయారీతో పాటు, ఇండెంట్ ప్రకారం సరఫరా చేయడం మరియు ఉత్పత్తి విస్తరణపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. టిటిడి సమాచార కేంద్రాల ద్వారా ఈ ఉత్పత్తుల అమ్మకాలను మరింత పద్ధతిగా నిర్వహించేందుకు కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు.నాసల్ డ్రాప్స్, హెర్బల్ ఫ్లోర్ క్లీనర్, నందిని గౌ ఆర్క్, లాగ్స్, చూర్ణం, ధూప్ స్టిక్స్, ధూప్ కోన్స్, విభూది, హెర్బల్ టూత్ పౌడర్, హెర్బల్ ఫేస్ ప్యాక్, హెర్బల్ సోప్, హెర్బల్ షాంపూ వంటి ఉత్పత్తులు తయారు చేస్తున్నామని చెప్పారు. కోయంబత్తూరుకు చెందిన ఆశీర్వాద్ ఆయుర్వేద సంస్థ సాంకేతిక సహకారంతో ఈ పంచగవ్య ఉత్పత్తులను టిటిడి తయారు చేస్తోందని చెప్పారు. పంచగవ్య ఉత్పత్తుల వల్ల కలిగే ప్రయోజనాలపై భక్తులకు అవగాహన కల్పించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భక్తులకు ఎక్కువ డిమాండ్ ఉన్న ఉత్పత్తులను గుర్తించి వాటి ఉత్పత్తిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ ఉత్పత్తులపై విస్తృత ప్రచారం కూడా చేపడుతున్నామని తెలిపారు.సందర్భంగా పంచగవ్య ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను పరిశీలించిన జేఈవో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గోశాల డైరెక్టర్ డా. ఎ.వి.ఎన్. శివకుమార్, ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డా. రేణు దీక్షిత్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి



– 35 మందికి రూ.30లక్షల92వేల రూపాయల చెక్కులు పంపిణీ



**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 12:** ప్రపంచం మొత్తం రాయలసీమ వైపు చూసే విధంగా గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా మార్చబోతున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 26వ విడుతలో భాగంగా మొత్తం 35 మందికి 30 లక్షల 92వేల రూపాయలు విలువచేసే చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ టీడీపీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎంతో పాటు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఇప్పటివరకు అర్బన్ నియోజకవర్గంలోనే ఐదున్నర కోట్ల రూపాయలు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించామన్నారు. ఇందులో సగానికి పైగా మైనార్టీలకు సాయం అందిందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ కూడా పేదల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి ఎంత ఖర్చైనా చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా అనంతపురం జిల్లాకు అత్యంత కీలకమైన హంద్రీనీవా కాలువను రికార్డ్ సమయంలో వెడల్పు చేసి శ్రీశైలం నుంచి ఈసారి 50 టీఎంసీల నీటిని తీసుకున్నామన్నారు. ముఖ్యంగా రాయలసీమను ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా మార్చబోతున్నారని.. ఇది రాయలసీమపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు రావాలంటేనే భయపడే పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని లక్షలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అర్బన్ నియోజకవర్గంలో ఇప్పటికే 130కోట్లతో అభివృద్ధి పనులు చేశామని.. ఇటీవల అసెంబ్లీలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి మరింత నిధులకు ఆమోదం లభించిందని.. త్వరలోనే ఈ పనులు కూడా చేపడుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, క్లస్టర్ ఇంచార్జ్ లు కాయగూరల శ్రీధర్, గోపాల్ గౌడ్, టిడిపి జిల్లా కార్యదర్శి కంతాదేవి టిడిపి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శృంగేరి శారదా పీఠం ఉత్తరాధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ ఈవో రవిచంద్ర

**అంకుశం న్యూస్ తిరుపతి మార్చి 12:** కర్ణాటక రాష్ట్రంలోని శృంగేరి శారదా పీఠం ఉత్తరాధికారి పూజ్యశ్రీ శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామివారిని టీటీడీ ఈవో శ్రీ ఎం. రవిచంద్ర గురువారం తిరుపతిలోని శ్రీ పద్మావతి కల్యాణ మండపాల వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్వో మురళీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారికి శ్రీవారి తీర్థప్రసాదాలు సమర్పించి ఆశీస్సులు పొందారు. భక్తుల ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం టీటీడీ ఇటీవలి కాలంలో నిర్వహిస్తున్న పలు ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఈవో స్వామివారికి వివరించారు.

టీటీడీ చేపడుతున్న ధార్మిక కార్యక్రమాలను స్వామివారు అభినందించి ఆశీస్సులు అందించారు.


## మాజీ పార్లమెంట్ సభ్యురాలుచింతా అనురాధ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్సార్ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 12:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా అమలాపురం హై స్కూల్ సెంటర్ లోని వైయస్ఆర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ జెండా ఆవిష్కరణ మరియు కేక్ కటింగ్ కార్యక్రమాల్లో పాల్గొన్న అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి చింతా అనురాధ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు, అమలాపురం అసెంబ్లీ కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జున్నూరి బాబీ , రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీనివాసరావు , వంటెద్దు వెంకన్నాయుడు , రాజుజ మెంబర్లు కుడుపూడి బాబు , కుడుపూడి భరత్ భూషణ్ , మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్రమణి , పట్టణ అధ్యక్షులు సంసాని నాని , మండల అధ్యక్షులు గుత్తుల చిరంజీవి , జెడ్పీటీసీ పందిరి శ్రీహరి గారు, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి గారు, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ట





**పోరుమామిళ్ల, మార్చి 12(అంకుశం పత్రిక):** ప్రధానోపాధ్యాయుడు బాలగంగి రెడ్డి ఆధ్వర్యంలో టేకురుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం శ్రీ జ్ఞాన సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది. స్థానిక గ్రామ పంచాయితీ సర్పంచ్ రమణారెడ్డి ప్రత్యేక అతిథిగా రావడం జరిగింది. భోగా చిన్నయ్య, పార్వతమ్మలు విగ్రహ ధాతలుగా, పాఠశాల పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు కలిసి ఒక్క లక్షా 21 వేల రూపాయలు చందాలు ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. విగ్రహ దాతలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రత్యేక పూజలతో, మేళ తాలాలతో, కొళాటాలతో, అన్నదాన కార్యక్రమాలతో విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించడము జరిగింది.

## ఘనంగా వైఎస్ఆర్సీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

– పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎం ఎల్ సీ







**.పోరుమామిళ్ల, మార్చి 12(అంకుశం పత్రిక):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16 వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్బంగా పోరుమామిళ్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంఎల్సీ గోవిందరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఎంఎల్సీ మాట్లాడుతూ... కార్యకర్తలు కూటమి ప్రభుత్వం పెట్టే దొంగ కేసులకు భయపడకుండా పార్టీ కోసం కష్టపడి పని చేయాలన్నారు. కష్టపడి పనిచేసే కార్యాకర్తలకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత రాబోవు రోజుల్లో ఖచ్చితంగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సీ.భాష, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైసిపి డాక్టర్ల విభాగం కార్యదర్శి, డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాశ్ రెడ్డి, అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే బద్వేల్ పట్టణంలో కూడా ఎంఎల్ఏ డాక్టర్ సుధమ్మతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి గజమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

## గుత్తి కోట ఉత్సవాల కోసం ఏర్పాట్లు పూర్తి చేయాలి

– : జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 12 :** ఈనెల 14, 15వ తేదీలలో నిర్వహించే గుత్తి కోట ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం గుత్తి కోట ఉత్సవాలు – 2026 నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14, 15వ తేదీలైన శనివారం, ఆదివారంలలో గుత్తి కోట ఉత్సవాలను నిర్వహిస్తుండగా, ఏ ఒక్క చిన్న సమస్య రాకుండా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. ఉత్సవాల కోసం ఒక్కరోజు మాత్రమే సమయం ఉందని, అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలన్నారు. ఉత్సవాలు నిర్వహించే ఫుట్ బాల్ గ్రౌండ్ లో వెన్యూ, స్టాల్స్ రేపటిలోగా సిద్ధం కావాలన్నారు. ప్రోటోకాల్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ కమిటీకి సంబంధించి అప్రోచ్ రోడ్లలో బిటి ప్యాచ్ వర్క్ పూర్తి చేయాలని, గ్రౌండ్ శుభ్రం చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా, టాయ్ లెట్స్ ఏర్పాటు చేయాలని ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులకు సూచించారు. స్టాల్స్, పార్కింగ్ వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని, ఏ సమస్య రాకుండా చూసుకోవాలని సూచించారు. గుత్తి కోట వారసత్వం గురించి అందరికీ తెలిసేలా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. అయా శాఖల అధికారులు సమన్వయంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో గుత్తి కోట ఉత్సవాలపై విద్యార్థులకు కాంపిటీషన్లను నిర్వహించాలన్నారు. వెన్యూ వద్ద, పార్కింగ్ వద్ద సెక్యూరిటీ, ట్రాఫిక్ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఎక్కువమంది ప్రజలు వచ్చే అవకాశం ఉండడంతో జాగ్రత్తగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, 108 వాహనాలను అందుబాటులో ఉంచాలని, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలన్నారు. ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన బాధ్యతలను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు.– ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, గుంతకల్లు ఆర్డీవో ఆర్బివిఎస్కే.శ్రీనివాస్, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, ఆయా శాఖల జిల్లా, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ ముఖ్యమంత్రిగాప్రజారంజకంగా పాలన








- దుష్ట, దౌర్జన్య ప్రభుత్వంపై పోరాటాలు చేద్దాం
- వైసీపీ ఆవిర్భావ వేడుకల్లో అనంత వెంకటరామిరెడ్డి
- అనంతపురంలో ఘనంగా వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం

**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 12 :** అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాసంక్షేమమే పరమావధిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తుందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అంతకుముందు దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బోయగిరిజమ్మ మహాలక్ష్మి శ్రీనివాస్ వసీం విజయభాస్కర్ రెడ్డి ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి శ్రీదేవి అనంత చంద్రారెడ్డి శివయ్య శ్రీనివాసులుఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ వైఎస్ఆర్ మరణం తర్వాత ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. వైఎస్ఆర్ ఆశయాలు కొనసాగించాలన్న ఆకాంక్షతో పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు చేయాలన్న సంకల్పంతో వైసీపీ అడుగులు వేసిందని తెలిపారు. ప్రతిపక్ష నేతగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వైఎస్ జగన్ అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. 3648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి జనంతో మమేకమై వారి కష్టాలు తెలుసుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. అధికారంలోకి రాగానే ఐదేళ్లలో ప్రజారంజక పాలన అందించారని తెలిపారు. కోవిడ్ వంటి పరిస్థితులు ఉన్నా ఎక్కడా సంక్షేమ పథకాలు ఆపలేదన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయినా వైసీపీకి 45 శాతం ఓట్లు వచ్చాయని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే అమలు చేసిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీది, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని చెప్పారు. ఈ రోజు ప్రతిపక్షంలో ఉన్నా కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. ఈ క్రమంలో అక్రమ కేసులు పెట్టినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడడం లేదన్నారు. వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటుందన్న వారందరికీ అభినందలు తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెడుతున్నారని, దౌర్జన్యపరులు విజృంభిస్తున్నారని విమర్శించారు. అనంతపురం వంటి ప్రాంతంలో ప్రజాప్రతినిధుల అవినీతి పెరిగిపోయిందన్నారు. ఎవరి ఆస్తులు ఎప్పుడు లాక్కుంటారోనన్న భయం ప్రజల్లో ఉందన్నారు. అధికార పార్టీ చేస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు ఎవరూ భయపడొద్దని.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్దామన్నారు. దుష్ట, దౌర్జన్య ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# బసవతారకం ఆసుపత్రి సేవల్ని క్షేత్రస్థాయికి తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే బాలక్రిష్ణదే


- క్యాన్సర్ బాధితులకు వారు అందిస్తున్నసేవలు వెలకట్టలేనివి.. పరిటాల శ్రీరామ్
- పాపంపేటలో బసవతారకం ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం


**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 12:** హైదరాబాద్ కేంద్రంగా ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సేవల్ని క్షేత్రస్థాయికి తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణదేనని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ మండల పరిధిలోని పాపంపేటలో బసవతారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన మరియు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వైద్యులు డా.రవి శంకర్, డా.జ్యోతి, డా.మన్విత, డా.ప్రభాకర్ ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. క్యాంప్ మేనేజర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పాపంపేటలో వందలాది మందికి ఎక్స్-రే చెస్ట్, అల్ట్రాసౌండ్, అబ్డోమెన్, అల్ట్రాసౌండ్ నెక్, మమ్మోగ్రఫీ, పాప్స్మెర్ వంటి అత్యాధునిక పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సందర్శించారు. వైద్యులతో మాట్లాడి ఈ ప్రాంతంలో ప్రజలకు ప్రాథమికంగా నిర్ధారించిన పరీక్షల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భయంకరమైన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఎంతో మంది ప్రాణాలు కాపాడిన ఆసుపత్రి బసవతారకం అన్నారు. ఆరోజు ఎన్టీఆర్ ఎంతో మంచి ఉద్దేశ్యంతో స్థాపించిన ఈ ఆసుపత్రిని వంద రెట్లు పైకి తీసుకెళ్లిన ఘనత ఎమ్మెల్యే బాలక్రిష్ణకే దక్కుతుందన్నారు. ఓ వైపు రాజకీయాలు, ఇంకో వైపు సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ.. ఆయన క్యాన్సర్ ఆసుపత్రికి తగిన సమయాన్ని కేటాయిస్తూ.. ఎంతో మందికి సేవలందిస్తున్నారన్నారు. ఇక్కడ స్క్రీనింగ్ క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్సలు అందిస్తారని శ్రీరామ్ అన్నారు...

# జర్నలిస్టులకు ఉచిత కంటి పరీక్షలు అద్దాలు పంపిణీ

- 17 తేదీన అనంతపురం ప్రెస్ క్లబ్
- కంటి ఆపరేషన్లు ఉచితం
- శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ సౌజన్యంతో కార్యక్రమం
- అనంతపురం సత్య సాయి జిల్లా ల లోనిజర్నలిస్టులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోండి
- మచ్చా రామలింగారెడ్డి
- రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్



APWJU
ANDHRA PRADESH WORIKING JOURNLIST UNION



**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 12:** ఇటీవల కాలంలో వర్కింగ్ జర్నలిస్టులకు కంప్యూటర్ ప్రతిరోజు వార్తలు రూపంలో విపరీతంగా పని చేస్తుండడంతో పెద్ద ఎత్తున జర్నలిస్టులకు కంటి సమస్యలు వస్తున్నాయి వాటి సమస్యలు పరిష్కరించాలన్న లక్ష్యంతో సత్య సాయి, అనంతపురం జిల్లాలోని ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ కంటి ఆరోగ్యం కొరకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ గారి సౌజన్యము సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఈ నెల 17 వ తారీకున అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు వర్కింగ్ జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షల అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు

వర్కింగ్ జర్నలిస్టుల తో పాటు వారి తల్లిదండ్రులు వారి పిల్లలు కూడా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. అవసరమైతే కంటి అద్దాలు కంటి ఆపరేషన్లు సైతం ఉచితంగా చేయడం జరుగుతుందని జిల్లాలోని ప్రతి ఒక్క జర్నలిస్టు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు ఇటీవల కాలంలో జర్నలిస్టులు ఎక్కువగా కంప్యూటర్లు చూడడం వల్ల డెస్క్ జర్నలిస్టులు జర్నలిస్టులు అందరూ కంటి సమస్యలు బాధపడుతున్నారని వాటిని పరిష్కరించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామని మచ్చ వివరించారు సత్య సాయి అనంతపురం జిల్లాలోనిఉమ్మడిఅనంతపురం జిల్లాలోని ధర్మవరం కదిరి పుట్టపర్తి పెనుకొండ మడకశిర రాప్తాడు సింగనమల కళ్యాణదుర్గం రాయదుర్గం తాడిపత్రి గుత్తి గుంతకల్ పామిడి అన్ని మండలాల్లో ఉన్నటువంటి జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు అందరూ ఈ ఉచిత కంటి పరీక్షల్లో పాల్గొనవచ్చునని మచ్చ రామలింగారెడ్డి అన్నారు

ఉచిత కంటి పరీక్షలు చేసుకోవాలని ఆసక్తి ఉన్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఈనెల 9తొమ్మిదవ తారీకు లోపు వారి పేర్లను నమోదు చేసుకోవాలని మచ్చ రామలింగారెడ్డి అన్నారు

జిల్లాలోని రెండు జిల్లాల అనంత సత్యసాయి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సీనియర్ జర్నలిస్టులు డెస్క్ జర్నలిస్టులు చిన్న పత్రికలు, ఫోటోగ్రాఫర్లు, కెమెరామెన్లు, యూట్యూబ్ జర్నలిస్టులు , అన్ని వర్గాల వర్కింగ్ జర్నలిస్టులు వారి పేర్లను నమోదు చేసుకుని వచ్చునని అన్నారు ఆసక్తి కలవారు ఈనెల15 తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు వారి ఆధార్ కార్డు మీడియా కార్డు జిరాక్స్ కాపీలతో కుటుంబ సభ్యుల వివరాలతోఅనంతపురం నగరంలోని అంకుశం పత్రిక కార్యాలయం నందు అందజేసి వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు

రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది జర్నలిస్టు మిత్రులందరికీ సహకరించగలరు

రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన అడ్రస్

మచ్చా రామలింగారెడ్డి
రాష్ట్ర అధ్యక్షులు ఎడిటర్ అంకుశం పత్రిక
98491521497386958666
షాకీర్ అధ్యక్షులు
వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్
సెల్ ఫోన్ నెంబర్
8074586699విజయ రాజు
కార్యదర్శి జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ కోడిమి జర్నలిస్ట్ కాలనీ అనంతపురం సెల్ నెంబర్ 9490062555

## ఆర్‌డీటీ కోసం 'లక్ష పోస్టు కార్డుల' ఉద్యమానికి న్యాయవాదుల మద్దతు

**అంకుశం న్యూస్ కళ్యాణదుర్గం మార్చి 12:** పేదల సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి సేవలందిస్తున్న ఆర్‌డీటీ సంస్థ ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్‌ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన 'లక్ష పోస్టు కార్డుల' ఉద్యమానికి కళ్యాణదుర్గం న్యాయవాదులు మద్దతు తెలిపారు. స్థానిక బార్ అసోసియేషన్ భవనంలో గురువారం న్యాయవాదులతో సమావేశమైన తలారి రంగయ్య, ఆర్‌డీటీ సంస్థ సేవలు కొనసాగేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా న్యాయవాదులు పోస్టు కార్డులపై సంతకాలు చేసి ప్రధానమంత్రి కార్యాలయానికి పంపించారు. కార్యక్రమంలో వైసీపీ లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతరెడ్డి, బీటీ రామాంజనేయులు, సీనియర్ న్యాయవాదులు దాదా కలందర్, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఎం ఎస్ ఎం ఈ రంగంలో గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్‌ను ప్రోత్సహించమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

--- కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మరియు ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల) శాఖల సహాయ మంత్రి సుశ్రీ శోభా కరంద్లాజే

-- ఎం ఎస్ ఎం ఈ గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్ పథకం వివరాలపై ఎంపీ కేశినేని శివనాధ్



**అంకుశం ప్రతినిధిన్యూ ఢిల్లీ మార్చి 12:** ఎస్ ఎం ఈ రంగంలో గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్‌ను ప్రోత్సహించమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మరియు ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల) శాఖల సహాయ మంత్రి సుశ్రీ శోభా కరంద్లాజే తెలిపారు. ఎం ఎస్ ఎం ఈ గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్ పథకం వివరాలపై గురువారం లోకసభలో ఎంపీ కేశినేని శివనాధ్ (చిన్ని )అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఎం ఎస్ ఎం ఈ రంగంలో గ్రీన్ ఇన్వెస్ట్మెంట్లను ప్రోత్సహించడం తద్వారా పర్యావరణానికి అనుకూలమైన సాంకేతికతలను చిన్న పరిశ్రమల్లో విస్తరించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తున్నట్లు మంత్రి వివరించారు. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు గ్రీన్ టెక్నాలజీ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు అమలు చేస్తున్న ఎం ఎస్ ఈ - గ్రీన్ ఇన్వెస్ట్మెంట్, ఫైనాన్స్ ఫర్ ట్రాన్స్ఫర్మేషన్ స్కీం (మీాజు–+×ఖీ) పథకం అమలు వివరాలను కేంద్ర మంత్రి వివరించారు. మంత్రి తెలిపిన వివరాల ప్రకారం, ఈ పథకం కింద మొత్తం రూ.353 కోట్ల నిధులు కేటాయించగా, ఇప్పటివరకు రూ.14.47 కోట్లు వినియోగించినట్లు వెల్లడించారు. ఇందులో ఇంటరెస్ట్ సబ్వెన్షన్ కాంపోనెంట్‌కు రూ.350 కోట్లు కేటాయించగా, రూ.13.22 కోట్లు ఖర్చు అయ్యాయన్నారు . ఇక ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్ (IEC) కార్యక్రమాల కోసం రూ.3 కోట్లు కేటాయించగా, రూ.1.25 కోట్లు వినియోగించారని తెలిపారు.

ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 5,800 యూనిట్లకు లబ్ధి చేకూర్చడం లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 5,096 సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమలు లబ్ధి పొందాయన్నారు. నిధుల విడుదల వివరాలు మంత్రి తెలిపారు. 2025 మార్చి 28న రూ.2.22 కోట్లు, అదే ఏడాది మే 23న రూ.0.27 కోట్లు, జూలై 31న రూ.4.48 కోట్లు, సెప్టెంబర్ 30న రూ.6.19 కోట్లు, అక్టోబర్ 16న రూ.0.06 కోట్లు విడుదలయ్యాయని మంత్రి చెప్పారు. దేశవ్యాప్తంగా ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 5,096 సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమ యూనిట్లు లబ్ధి పొందాయన్నారు . రాష్ట్రాల వారీగా చూస్తే తమిళనాడులో అత్యధికంగా 1,067 యూనిట్లు, తరువాత పంజాబ్ 610, రాజస్థాన్ 608, మహారాష్ట్ర 578, హర్యానా 529 యూనిట్లు ఉన్నాయన్నారు . ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 128 యూనిట్లు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాయన్నారు.ఇందులో 202324లో 20, 202425లో 46, 202526లో 62 యూనిట్లు ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

## హెచ్ పి వి టీకా.. బాలికల భవిష్యత్తుకు భరోసా



**.పోరుమామిళ్ల, మార్చి 12(అంకుశం పత్రిక):** సర్వైకల్ క్యాన్సర్ నుంచి బాలికలను రక్షించేందుకు పట్టణంలోనే ప్రభుత్వాసుపత్రిలో గురువారం హెచ్ పి వి టీకా 14 సంవత్సరముల నుంచి 15 సంవత్సరంలోపు బాలికలకు వేయడం జరిగింది. ఈ ప్రక్రియ ఆడబిడ్డల భవిష్యత్తుకు భరోసా ఇస్తుందని, కచ్చితంగా 14 నుంచి 15 సంవత్సరంలోపు ఆడపిల్లలకు ఈ టీకా వేయించి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని, ఈ టీకా పూర్తిగా ఉచితమని వైద్య బృందం అన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, జంట పంచాయితీల సర్పంచులు యనమల సుధాకర్, చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సాదు వెంకటేశ్వర్లు, లకిడి జయరాం, శివ, మహిళా డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అలిపిరి వద్ద భక్తుల లగేజి కౌంటర్‌ను పరిశీలించిన టీటీడీ ఈవో రవిచంద్ర



**అంకుశం న్యూస్ తిరుపతి మార్చి 12:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు అలిపిరి వద్ద ఏర్పాటు చేసిన లగేజి డిపాజిట్ కౌంటర్ పనితీరును టీటీడీ ఈవో శ్రీ ఎం. రవిచంద్ర పరిశీలించారు. టిటిడి సివిఎస్వో కేవీ మురళీకృష్ణ తో కలిసి గురువారం టిటిడి ఈవో తనిఖీలు నిర్వహించారు. భక్తులు అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు వెళ్లే సమయంలో తమ లగేజిని కౌంటర్‌లో డిపాజిట్ చేయగా, వాటిని భద్రంగా తిరుమలకు తరలించే విధానంపై అధికారులు ఈవోకు వివరించారు. లగేజి డిపాజిట్ చేసిన వెంటనే ఆటోమేటిక్‌గా రూపొందే క్యూఆర్ కోడ్‌తో కూడిన రసీదు భక్తులకు అందజేస్తున్నట్లు తెలిపారు. సాధారణ రోజుల్లో సుమారు 6 వేల బ్యాగులు, ప్రత్యేక పర్వదినాల్లో 10 వేల వరకు బ్యాగులు తిరుమలకు భద్రంగా రవాణా చేస్తున్నట్లు అధికారులు వివరించారు. అనంతరం ఈవో లగేజి కౌంటర్‌లో ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అలిపిరి ఏవిఎస్వో రమేష్ కృష్ణన్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలతో డిఆర్ఓ మలోలసమావేశం



**అంకుశం న్యూస్అనంతపురం, మార్చి 12 :** అనంతపురం కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ లో గురువారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో డిఆర్ఓ ఏ.మాలోల నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు.

- ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన ఎన్నికల క్లెయిమ్స్ డిస్పోజల్ , ఓటర్ మ్యాపింగ్ తదితర అంశాలపైసమీక్షించారు.
- ఈ సమావేశంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, సీనియర్ అసిస్టెంట్, బెంజిమెన్, మరియు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు నారాయణస్వామి ( టిడిపి) ఈశ్వర్ ప్రసాద్ సోమశేఖర్ రెడ్డి (వైఎస్ఆర్సిపి) ఇమామ్ వలి ( ఐ ఎన్ సి) బాల రంగయ్య (సిపిఐ. ఎం) అంజయ్య ( బీఎస్పీ) పాల్గొన్నారు.